17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శనివారం | 30 మార్చి 2024 | పేజీలు 8


ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా

## భరోసా కల్పిస్తాం

చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్** :చిత్తూరు జిల్లాలో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా విని యోగించుకునేలా భద్రతను ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ జాషువ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్ని కల నేపథ్యంలో జిల్లా లో ప్రశాంతమైన వాతా వరణంలో ఎన్నికల ని ర్వహణ కొరకు ప్రజల కు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు, ప్రజలు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా స్వే చ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిం చుకో వాలని తెలుపుతూ జిల్లాలో ప్రతి రోజు పలు ప్రాంతాలలో కేంద్రసాయుధ బలగాలతో పోలీ సుల కవాతు ప్రదర్శన నిర్వహించడం జరుగు తోందని జిల్లా ఎ స్పీ జాషువ తెలిపారు. చితూ రు జిల్లాలో ఇప్పటి వరకు మూడు క ంపెనీ ల ఎస్ఎస్‌బి, ఒక యూనిట్ సిఆర్పిఎఫ్ బలగం కేటాయించామని,సిఆర్పి ఎఫ్ కంపెనీని కుప్పం సబ్ డివిజన్‌కు, ఒక ఎస్ఎస్‌బి బలగం నగరి సబ్ డివిజన్‌కు మరో రెండు ఎస్ఎస్‌బి బల గాలను చిత్తూరు పలమనేరు సబ్‌డి విజన్‌కు అటాచ్ చేసామ న్నారు.ఈ బలగాలను ఆయా స బ్‌డివిజన్ అ ధికారుల ఆదేశా లపై పలు ప్రాం తాలలో క వాతు నిర్వహిస్తుం టామ న్నారు.

## ఆది సేవలు మాకోద్దు...



మాట్లాడుతున్న అసమ్మతి నాయకులు

నూతన అభ్యర్థిని ప్రకటిస్తే పనిచేస్తా

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ అసమ్మతి నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్**

సత్యవేడు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం అభ్యర్థి ఆదిమూలం సేవలు తమకు వద్దని, ఆయన స్థానంలో నూతన అభ్యర్థిని ప్రకటిస్తేనే తాము పార్టీకి పనిచేస్తామని సత్యవేడు నియోజకవర్గ టిడిపి అసమ్మతి నేతలు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఆదిమూలంతో తాము ఈమడలేమని శుక్రవారం ఎన్ఆర్ఐ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో తిరుపతిలోని ఓ ప్రైవేటు హెూటల్‌లో సత్యవేడు నియోజ కవర్గానికి సంబంధించినఏడు మండలాల టిడిపి అసమ్మతి నాయకులు సమావేశమయ్యారు. సత్యవేడు నియోజకవర్గంలో మేముఎట్టి పరిస్థితిలోనూ ఆదిమూలంకు సహకరించ బోమని.. ఇసుక, మట్టి మాఫియాతోపాటు ప్రతి గ్రామంలోని చిన్న పనులకు సైతం లంచాలు తీసుకుంటూ

మిగతా 2లో

## అవినీతి మరకలేని పార్టీ బిజెపి



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలు పార్టీల నాయకులు

నాయకత్వ లక్షణాలు లేనివ్యక్తి జగన్

బలహీన వర్గాలకు న్యాయం చేయని పార్టీ వైఎస్ఆర్సిపి

వైసిపి జగన్ రెడ్డి ఒక్కడిదేనా...

మాకు వర్తించదా.?

వైసిపికి దళితుల ఓట్లు కావాలి...

పదవులు మాత్రం నో

జగన్ అరాచక విధానాలు నచ్చకే పార్టీని వీడాను

సామాజిక న్యాయంతో బీసీలను దగా చేస్తున్న జగన్

తిరుపతి కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్

బలిజలకు సీట్ ఇవ్వని మోసగాడు జగన్

ఓట్లు బలిజలవి సీట్లు రెడ్లువి... ఇదేనా సామాజిక న్యాయం

తిరుపతిలో కూటమి అభ్యర్థికి విశేష స్పందన

తిరుపతిలో పార్లమెంట్ అసెంబ్లీలో కూటమి జెండా ఎగరడం ఖాయం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్పష్టం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

దేశంలో అవినీతి లేని పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి మాత్రమేనని, నాయకత్వ లక్షణాలు లేని వ్యక్తి ఒక జగన్మోహన్ రెడ్డిఅని, వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వ లక్షణాలతో కూడిన పాలన అందించి ప్రజల మన్ననలు పొందితే ప్రస్తుతం ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డికి ఎటువంటి నాయకత్వ లక్షణాలు లేకుండా బడుగు బలహీన వర్గాలకు మొండి చెయ్యి చూపుతున్నారని, వైఎస్ఆర్సిపి జగన్ రెడ్డి ఒక్కడిదే నా ఆ పార్టీ కోసం కష్టపడిన మాకంతా వర్తించదా అని తిరుపతి కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు ప్రశ్నించారు. శుక్రవారం ఓ ప్రైవేట్ హెూటల్లో నిర్వహించిన తిరుపతి కూటమి ఎంపీ అభ్యర్థి నాయకులు కార్యకర్తలతో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుంచి వస్తున్న నిధులతో పనులు చేస్తుంటే తమ ప్రభుత్వం చేస్తుందని గొప్పలు చెప్పుకోవడం ఒక జగన్మోహన్ రెడ్డికి తగునని పేర్కొన్నారు.

మిగతా 2లో

## సాగరమాలకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయించండి

కామిరెడ్డి సోదరులు



2లో..

**నాయుడుపేట,మేజర్ న్యూస్**...నాయుడుపేట నుంచి కృష్ణపట్నం పోర్టుకు నూతనంగా నిర్మిస్తున్న సాగరమాల రోడ్డుకు పలు ప్రాంతాలలో సర్వీస్ రోడ్ల నిర్మాణం మంజూరు కొరకు రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఎన్.డి.సి.సి. ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి కోరారు.

## చెవిరెడ్డికి కోడ్ వర్తించదా.?

అధికారులు చెవిరెడ్డి ఉచ్చులో పడితే ఇంటికి పోతారు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన చెవిరెడ్డి, మోహిత్ రెడ్డి లను అనర్హులుగా ప్రకటించాలి : కేంద్ర రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కు టిడిపి జనసేన నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నచంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆయన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లకు ఎన్నికల కోడ్ వర్తించుదా.? అని టిడిపి జనసేన నేతలు దేవర మనోహర్, దొడ్ల కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు.

మిగతా 2లో



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

కెబిలే అవుట్ షెకీనా చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గుడ్ ఫ్రైడే సందర్భంగా సీనియర్ పాస్టర్ ఆరుల్ అరసు ఆధ్వర్యంలో శు క్రవారం 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి, యేసు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు. మానవాళి పాతపరిహారంగా కల్వరి సిలువలో ప్రాణ త్యాగం చేసి, బలియర్పనగా అర్పించుకొన్న యేసు క్రీస్తు మరణాన్ని వందలాది మంది క్రైస్తవులు సిలువ ధ్యానం చేశారు.

2లో..

## పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్**

నగరపాలక పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమాలని పకడ్బందీగా అమలు చేయాలని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఎన్నికల బృందాలను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నగరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ, లా అండ్ ఆర్డర్, స్వీప్ బృందాలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ..

మిగతా 2లో



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ



ప్రచారం చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురుజాల

వైకాపా అరాచక పాలనకు

## స్వస్తి పలుకుదాం

చిత్తూరు టీడీపీ, బిజెపి,జనసేనల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

వివరాలు 8 లో

సీఎం జగనన్న సంక్షేమ పథకాలకు..

## జై కొట్టిన టీడీపీ నాయకులు

తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

వివరాలు 4లో

ఓటు వేస్తాం..

## అందరి చేత వేయిస్తాం..!

ఉత్సాహంగా "స్వీప్ స్పోర్ట్స్ క్యాంప్"

వివరాలు 4లో

## రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం)
6.22 (శనివారం)
సహరి ( ఉదయం)
4.47 (ఆదివారం )

## మొదటిపేజీతరువాయి....

### భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

పాస్టర్ అరుల్ అరుసు మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. యేసు క్రీస్తును హింసించిన వారికి క్షమాగుణం, శిలువ రక్తదారులతో మానవాళి పాపంను పరిహరించమని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవ లన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరి ంచాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. శిలువ పాటలు పాడుతూ, దేవుని త్యాగమును స్తుతించారు. ఈ ప్రార్థనలో జోయల్, శామ్యూల్, చరణ్ చందు, జెర్మియా, మోనికా, సూసన్, జెస్సీ, జాషువా, డా.మోషే, దయాలన్, రఘు పాల్గొన్నారు.

### పగడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

. నగరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తీరుపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే బ్యానర్లు, జెండాలు, పోస్టర్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ కార్యక్రమం అయినా రిటర్నింగ్ అధికారి వద్ద నుండి అనుమతులు తీసుకో వాలన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు సంబంధించి అనుమతులను తనిఖీ చేయాలన్నారు. అన్ని ఎన్నికల బృందాలు రోజువారి నివేదికలను సకాలంలో, సక్రమంగా సమర్పించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయా లని, 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటరుగా నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చెవిరెడ్డికి కోడ్ వర్తించదా.?

శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రేణిగుంట మండల పరిధిలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములలో దాదాపు 45 కోట్ల విలువైన ప్రచార సామాగ్రిని ఎన్నికల అధికారులు సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిని గుర్తించి ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చినవారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజలకు తాయిలాలుతో మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేసిన అధికార పార్టీ నాయకుల పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దీనిపై జాతీయ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు జిల్లా ఎన్నికల అధికారి, నియోజకవర్గ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. 45 కోట్లు పెట్టి ప్రజాధనంతో ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకోకుండా తన పార్టీ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శి ంచారు. వెంటనే ఎన్నికల సంఘం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా ప్రయోజనాల కోసం డబ్బులు వెచ్చించడం కన్నా ప్రచారాలకు చెవిరెడ్డి పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తానన్నారు. తుడా నిధులను మండలాలకు మార్పిడి చేసి అధికారులను ఉచ్చులో ఇరికించారని ఆరోపించారు. చెవిరెడ్డి ఉచ్చులో అధికారులు పడితే ఇంటికి పోవడం ఖాయమని, ఇప్పటికైనా అధికారులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ విధులు నిర్వహిం చాలన్నారు. లేనిపక్షంలో ఎలక్షన్ కమిషన్ చర్యలకు బాధ్యులవుతారని విజ్ఞప్తి చేశారు.తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు కిషోర్, హరీష్, సాయి పాల్గొన్నారు.

## సూపర్ 6 పథకాలపై ఇంటింటికి ప్రచారం



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్** .పట్టణం లోని కోర్ట్ సెంటర్ ప్రాంతం లో శుక్రవారం సాయంత్రం నాయకులు, యువత ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ కార్యక్రమం పై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కుమారుడు జస్వంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు మంచి భవిష్యత్ అందించాలన్న,విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని తెలిపుతూ,బాబు సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.ఒక్క ఛాన్స్ అని ఈ ప్రభుత్వం అందరిని మోసం చేసిందని, ఒక్క ఛాన్స్ తో రాష్ట్రం ఎంతో వెనుక బడి పోయిందన్నారు,.యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మోసం చేయడంతో,ఉపాధి లేక తప్పు దోవ పట్టించి ఒదన్నారు.రాష్ట్రం అన్ని రంగాలలో వెనుక బడి అన్నారు .విద్యుత్ చార్జీలు పెంచము అని చెప్తూనే పెంచేశారు. చార్జీలు,నిత్యవసర సరుకులు ధరలు పెంచారు. ఉమ్మడి కలయిక లో ఏర్పడే ప్రభుత్వం కు అందరూ స్వాగతం పలికి ఈ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,బిల్లు చెంచురామయ్య, ఆరికట్ల మస్తాన్ నాయుడు,చాన్ బాషా, అబ్దుల్ రహీమ్ పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో
## రూ.1.06 లక్షలు స్వాధీనం

**సోమల, మేజర్న్యూస్:**మండల కేంద్రంలో రూ.1.06 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ వెంకట నరసింహులు శుక్రవారం తెలిపారు. ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టినట్టు చెప్పారు. బొలెరో వాహనంలో ఎటువంటి రసీదులు లేకుండా తరలిస్తున్న రూ.1.06 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. పీలేరుకు చెందిన గౌస్ పీర్ నగదు తరలిస్తుండడంతో సీజ్ చేశామని చెప్పారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దేవరాజులు,నగేష్,బాల పాల్గొన్నారు.



## ఆది సేవలు మాకొద్దు...

అక్రమాలకు పాల్పడిన ఆయనకు సహకరి ంచేందుకు నాయకుల కంటే ముందుగా కార్యకర్తలు సుముఖంగా లేరన్నారు .ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగేందుకు ఏం మొహం పెట్టుకుని ప్రజలను అడగాలని, అవినీతికి పాల్పడిన అవకాశవాదితో తాము పనిచేయలేమని వాపోయారు. పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు చెప్పినా ఆదిమూలంకు సహకరించే పరిస్థితి సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు, నారాయణవనం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, నాగలాపురం, కేవీబీపురం, సత్యవేడు మండలాల నాయకులు లేరన్నారు. ఇప్పటికైనా ఆదిమూలంకు పార్టీలో ఎమ్మెల్సీ లాంటి ఇతర అవకాశాలు కల్పించాలని, సత్యవేడు నియోజవర్గానికి నూతన అభ్యర్థిని ప్రకటిస్తే....అప్పుడే ఉమ్మడి పార్టీ నాయకులందరూ కలిసి గెలిపించుకుంటామన్నారు. ఈ విషయంపై నేడు శ్రీకాళహస్తిలో జరిగే చంద్రబాబు నాయుడు యాత్రకు తాము హాజరై ఆయన దృష్టికి తీసుకెళ్లి సమస్యను అక్కడే పరిష్కరించుకుంటామని తెలిపారు.సత్యవేడు నియోజకవర్గంలోని క్లస్టరం ఇన్ఛార్జి కన్నయ్యనాయుడు(బీఎన్కండ్రిగ), టీడీపీ నారాయణవనం మండల అధ్యక్షులు గిరిబాబు, మునస్వామి యాదవ్ (కేవీబీపురం), తిరుమలరెడ్డి(పిచ్చాటూరు), వెంకట కృష్ణయ్య (పార్లమెంట్ సాధికారిక కన్వీనర్), వరలక్ష్మి(నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు), నారాయణవనం మండల ఎస్సీసెల్ అధ్యక్షులు గోపి, మహిళా మండల అధ్యక్షులు పి.లత(నారాయణవనం), ఏకే లత(తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు), షణ్ముగం(నారాయ ణవనం క్లస్టర్ ఇన్ఛార్జి), ఉషారాణి(బీఎన్కండ్రిగ మహిళా అధ్యక్షురాలు),లోకేష్నాయుడు, చలపతి నాయుడు (వరదయ్యపాళెం), శివ శంకర్, మునిరాజు, అన్ని మండ లాల అసమ్మతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగరమాలకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయించండి-కామిరెడ్డి సోదరులు

శుక్రవారం నెల్లూరు నగరంలో విజయసాయిరెడ్డి కార్యాలయంలో కామిరెడ్డి సోదరులు ఎన్ డి సి సి డైరెక్టర్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి నాయుడుపేట ప్రాంత రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు.సూళ్లూరుపేట నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంతో జరుగుతున్నాయని విజయసాయిరెడ్డికి తెలిపారు. ముఖ్యంగా నాయుడుపేట సమీపంలో సాగరమాల రహదారి నూతననిర్మాణం యుద్ధప్రాతిపదికన కొనసాగుతుందని వారు తెలిపారు.సాగరమాల రహదారి నిర్మాణం కొరకు భూసేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు, తాము తమ ప్రాంత రైతులతో మాట్లాడి పూర్తిగా సహకరించామని వారు విజయసాయిరెడ్డికి తెలిపారు. నాయుడుపేట మండల పరిధిలో మర్లపల్లి, అన్నమేడు, కూచివాడ, కాపులూరు, చిలమత్తూరు గ్రామాల పరిధిలో సాగరమాల రహదారికి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వారు వివరించారు. సాగరమాల రహదారి రైతుల పంట పొలాల మధ్యలో నిర్మిస్తున్నారని తెలిపారు. సర్వీస్ రోడ్లు నిర్మించకపోతే, రైతులు తాము పండించిన వరి ధాన్యాలను తమ పొలాల నుంచి బయటికి తీసుకురావడానికి కూడా ఇబ్బందులకు గురవుతారని వారు తెలిపారు. రైతు పక్షపాత ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడకూడదని, తాము తమ ప్రాంత రైతులతో కలిసి రైతుల సమస్యలను తెలియజేస్తున్నామని తెలిపారు.ఈసందర్భంగా వారిని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తాను ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలో పార్టీ విజయానికి గట్టిగా కృషి చేయాలని కోరారు.

మరోసారి కిలివేటి సంజీ వయ్యను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.రాష్ట్ర ప్రయోజనాల కొరకు ప్రజాసేవకుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్య క్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,చిల్లకూరు శ్రీనివాసులు రెడ్డి, నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం, గ్రామరైతులు పాల్గొన్నారు.

## అవినీతి మరకలేని పార్టీ బిజెపి



తాను కేవలం దళితుడు అనే కారణంతో రాజకీయంగా ఎదగనీయకుండా తనను ఒంటరిని చేయాలనుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. తాను ఒక ఐఏఎస్ అధికారిగా ఉండి ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో 2014లో జగన్మోహన్ రెడ్డి వెంట పాదయాత్రలో పాల్గొని తన వంతు సాయాన్ని అందించారని చెప్పుకొచ్చారు. జగన్ చెల్లెలు షర్మిలతో పాటు వారి అమ్మగారైన విజయమ్మతో ఎన్నో దీక్షల్లో పాల్గొని వారికి అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. అటువంటి తనను ఎంపీగా ఉండి ఆఖరికి ఎమ్మెల్యే కు తీసుకొచ్చారని చెప్పుకొచ్చారు. తనకు ఎమ్మెల్యే సీటు వద్దని పార్లమెంటు లో ఉంటే తన మేధాశక్తితో కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ప్రాంతానికి న్యాయం చేయాలనుకుంటే తనకు మొండి చెయ్యి చూపించారన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు తిరుపతి అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు వైసీపీ నాయకులు పలుమార్లు జగన్ ఏదో ఒక పదవిని ఇస్తాడు తనకు నచ్చజెప్పిన తాను వద్దని బయటకు వచ్చానన్నారు. తనకు నామినేటెడ్ పదవులను ఇస్తామని చెప్పి ఆశ చూపించారని, అయితే తనకు ఎంపీ తప్ప ఇంకేమీ వద్దు అని పార్టీ నుంచి వీడినట్లు చెప్పారు. అయితే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనకు ఎంతో సాయం చేశారని, ఎంపీ బీజేపీ ఎంపీ సీటు రావడానికి కారణం కూడా పవన్ పాత్ర ఉందని తెలిపారు. రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు గెలిపించాలని, తిరుపతి అభివృద్ధికి కృషి చేయాలని అందుకు తనకు అవకాశం ఇవ్వాలని ప్రసాదరావు కోరారు. ఈ ఎన్నికల్లో జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయాన్ని 175 స్థానాల్లో గెలుచుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఓట్లను దండుకుంటూ వారికి ఎలాంటి న్యాయం చేయని వ్యక్తి ఒక జగనే నన్నారు. ఒకసారి ఓడిన మరోసారి గెలిచానని అయితే చిత్తూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, సర్వేల ప్రకారం కూడా తానుకు మంచి మెజారిటీ వచ్చిన జగన్మోహన్ రెడ్డి మాత్రం తనను పక్కన పెట్టారన్నారు. వారి సామాజిక వర్గానికి విజయానంద రెడ్డికి సిటి కేటాయించడం అంతరిమేమిటో అందరికీ తెలపాలన్నారు. విజయానంద రెడ్డి ఒక ఎర్రచందనం స్మగ్లర్ అని దగ్గర ధనం ఎక్కువగా ఉన్న కారణంతో ఆయనకు సీటు ఇచ్చారని పేర్కొన్నారు. విజయానంద రెడ్డి పై సుమారు 64 కేసులు ఉన్న వ్యక్తికి జగన్ మోహన్ రెడ్డి సీట్ ఇవ్వడం అనేది ఎలాంటి మూరు ?డు అని అర్థమవుతుందన్నారు. రాయలసీమలో 74 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో బలిజలకు రెండు స్థానాలు కేటాయించి ఉంటే ఆ రెండు స్థానాలను కూడా తన సొంత సామాజిక వర్గానికి కేటాయించడం పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి పవన్ కళ్యాణ్ బిజెపిని కూటమిగా చేసుకున్నారని, కేంద్రంలో నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి మోడీని రాష్ట్రంలో రాజకీయ అనుభవజ్ఞుడైన టిడిపి అధినేత చంద్రబాబు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తులన్నారు. వీరి సారథ్యంలో తాను తిరుపతి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. తిరుపతి నియోజవర్గంలో వైసీపీ నాయకులు కరుణాకర్ రెడ్డి ఆయన తనయుడు అభినయ రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. నియోజకవర్గ ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన బిజెపి టిడిపి టిడిపి కూటమిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఉండాల గోపీనాథ్ రెడ్డి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, శాంతా రెడ్డి, అజయ్ కుమార్, చంద్రారెడ్డి, జల్లి మధుసూదన్, డాక్టర్ శ్రీహరి రావు, పెనుబాల చంద్రశేఖర్, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి మల్లారపు రవి, ప్రసాద్, గుండాల నాయక్,తిరుపతి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టీలు పాత్ర వితరణ



స్టీలు పాత్రను అందచేస్తున్న దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** మండలంలోని చవట గుంటలో వెలసి ఉన్న శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయానికి భారతం మెట్టకు సంబంధించిన టీచర్ పరమాత్మ , నాగరాజమ్మ దంపతులు స్టీల్ పాత్రను వితరణగా అందజేశారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని స్టీల్ పాత్రను ధర్మకర్త మండల కి అందజేశారు. స్టీలు పాత్ర వితరణ చేసిన దంపతులను ధర్మకర్త మండలి అభినందించారు

## ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కోట, మేజర్ న్యూస్ :** ఓటు మన భవిష్యత్తుకు దిక్సూచి అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. శుక్రవారం ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గాలకు అతీతంగా మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ నాగరాజారావు, ఏ ఈ ఆర్ ఓ శంకరయ్య ,ఎస్సై నాగబాబు, డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జున రావు, ఈఓపిఆర్‌డి శ్రీనివాసులు ,పంచాయితీసెక్రటరీలు,పోలీసులుపాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయ ంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకు మార్చనలు నిర్వ హించారు. ఆలయం దర్శిం చుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కాం్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమ నాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యు లు భక్తులు మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## బెతేల్ షారోన్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం బాల గుంట వెలసిన బేతేల్ షారోన్ చర్చి, రాజా వీధిలో ఉన్న యెహవాహీరే మీరే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. క్రీ స్తు ఏసుక్రీస్తు మరణించిన రోజు, దేవుని యొక్క ఏ డు సూత్రాలను విశ్వాసకులకు వివరించారు . అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర`మంలో పాస్టర్లు ఆశీర్వాదం, బాబు, సరోజినీ ఆగిస్తే, విశ్వాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర్లుగా వెలుస్తున్న జగనన్న కాలనీలు

**పేదల గృహ నిర్మాణానికి పెద్ద పీట వేసిన జగన్ ప్రభుత్వం...వేర్వేరు దశల్లో గృహ నిర్మాణాల పనులు**



జగనన్న కాలనీ

**కోట, మేజర్ న్యూస్ :** పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తూ ఓ ఇంటి వారిని చేస్తోంది జగనన్న ప్రభుత్వం. అందుకోసం వైయస్సార్ జగనన్న కాలనీలోని లే అవుట్లలో "నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేశవరం, చిట్టేడుతో పాటు పలు గ్రామ పంచాయతీలలో గృహ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఆయా లే అవుట్లలో గృహాలను నిర్మించుకునేందుకు అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉండడంతో పాటు విద్యుత్, రోడ్లు, నీటి వసతి కూడా పూర్తిస్థాయిలో కల్పిస్తున్నారు. లబ్దిదారులు గృహాలను నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో గృహ నిర్మాణాల వేగం పెరుగుతోంది. ఇప్పటివరకు పరిపాలించిన ముఖ్యమంత్రులలో ఏ ఒక్కరూ పేదలకు సొంత ఇంటి స్థలం ఇచ్చిన పాపాన పోలేదు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంతింటి కలను సాకారం చేస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు మండలంలో 299 ప్లాట్లను కేటాయించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన-వైయస్సార్ గ్రామీణ్ క్రింద మండలంలో 218 గృహాలు మంజూరు కాగా బేస్ లెవెల్, రూఫ్ లెవెల్, స్లాబ్, పూర్తయినవి వేర్వేరు దశల్లో 81 గృహ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక స్టీలు సిమెంటును ఎప్పటికప్పుడు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండారు. ఆయా ప్రాంతాలలో గృహాలను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేస్తూనే.. అవసరమైన సిమెంటు, స్టీలును అందుబాటులో ఉంచారు. లబ్ధిదారులకు నాణ్యమైన డోర్ ఫ్రేమ్స్, విండో ఫ్రేమ్స్, డోర్ షట్టర్స్ ,విండో షట్టర్స్, ఎలక్ట్రికల్ వస్తువులు తదితర వాటినీ కూడా ప్రభుత్వం తక్కువ ధరకే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం అందించిన రూ1.80 లక్షలకు తోడు స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు గృహాలను నిర్మించుకునేందుకు వీలుగా మెప్మా, డి ఆర్ డి ఏ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతనందిస్తోంది. సొంతంగా ఇంటిని నిర్మించుకోవాలనేది మా కల. మాలాంటి పేద వర్గాల సంతోషానికి కారణమైన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటాం.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం నాడు ఘనంగా 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,అన్న క్యాంటీన్ నందు భోజన ఏర్పాట్లు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నటసార్వభౌమ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ప్రియతమ నాయకుడు అన్న ఎన్టీ రామారావు కేవలం తెలుగు ప్రజల గుర్తింపు కోసం వారి హక్కుల కోసం పోరాడేందుకు తెలుగుదేశం పార్టీని నెలకొల్పారని , కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే తెలుగోడు గర్వంగా తలెత్తుకునే విధంగా విధి విధానాలను ఆయన తీసుకొచ్చారని, నేటికీ తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల జీవనాడిగా ఉండడానికి ఆనాడు ఆయన పేద ప్రజలకు అందించిన ఎన్నో సంక్షేమ పథకాలు అని, ఈనాటికి కూడా తెలుగు ప్రజలు ఆయనను మర్చిపోలేదన్నారు, ఆయన ఆశయాలను ఆచరణలో పెడుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపిస్తూ తెలుగుదేశం పార్టీని తన భుజాన వేసుకొని తెలుగు ప్రజలకు పార్టీ పైన ఉన్న నమ్మకాన్ని ఈనాటి కూడా చెక్కుచెదరానీయకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని వాటన్నిటికీ కూడా ఎన్టీ రామారావు ఆదర్శప్రాయులని తమ నాయకుడు పలు సందర్భాల్లో తెలిపారని ,ముఖ్యంగా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా అనునిత్యం ప్రజల కోసం పోరాడే వ్యక్తులను తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందని అలాంటి వారికి నారా చంద్రబాబు నాయుడు భుజం తట్టి ప్రోత్సహిస్తూ వారి వెన్నంటే ఉంటారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భ వాని చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు హేమంబార్ గౌడ్, యువత అధ్యక్షులు లక్ష్మీపతి, కార్యదర్శి భానుమూర్తి, మంజు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంకష్ట హర చవితి అంజి వినాయక స్వామి హోమం

**దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకట చవితిని పురస్కరించుకొని అంజి వినాయకస్వామి వద్ద గణపతి హోమం పూజలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మం డలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీ నివాసులు దేవస్థానం ఆ ధ్వర్యంలో సంకట చవతి నాడు గణపతి హోమం నిర్వహించారు. ప్రతి నెలా సంకట చవితి నాడు అంజి వినాయక స్వామి వద్ద అనేక మంది భక్తులు తాము విడివిడిగా నిర్వహించుకోలేని గణపతి హోమాన్ని ఆర్జిత సే వగా నిర్వహించుకుంటూ తమ కు టుంబాలకు గణపతి అను గ్రహం కలుగుతుందని సంకట చవతిని పురస్కరించుకొని ఆలయంలో అంజి గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకు లు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించి, గణపతి హోమాన్ని శా స్త్రయు క్తంగా నిర్వహించారు. అనంతరం అంజి వినాయక స్వామి అభిషేకాన్ని నిర్వహించి, స్వా మివారికి విశిష్ట అలంకా రం చేశా రు. ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు.ఈ గణపతి హోమ పూజాది కార్యక్ర మాల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు కంట ఉదయ్‌కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియా దవ్ దేవస్థానం అర్చకులు, వేద పండితులు, అధికారులు చైర్మ న్ సిసి సుదర్శన్ రెడ్డి రాజా, నాగ రాజు, పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు వేద బ్రాహ్మణులకు పంచాంగం వస్త్రదావ వితరణ మహోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం పట్టణంలోని, పాతపేట లోనీ శ్రీ ప్రసన్న సోమేశ్వర స్వామి దేవాలయం నందు వేద బ్రాహ్మణులకు పంచాంగం మరియు వస్త్రదాన వితరణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు కార్యనిర్వాహకులు ఎం.ప్రభాకర్,కుటుంబస్తులు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది? 30-03-2024 శని వారం ఉ 10.45 గంల పైన 12.00 గంటల మధ్య కుప్పం పాతపే టలోని శ్రీ ప్రసన్న సోమేశ్వరస్వామి దేవాలయము నందు శ్రీ పార్వ తీపరమేశ్వరుల దివ్యకటాక్షముతో వేద బ్రాహ్మణుల ఆశీర్వాదముతో రాబోయే శ్రీ క్రోధినామ సంవత్సరములో కుప్పం ప్రాంతం సస్యశ్యా మలంగా, సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ-శాంతులతో, సిరిసంపదలతో, ఆనందముగా ఉండాలని దైవస్వరూపలైన వేద బ్రా హ్మణులకు పంచాంగం మరియు వస్త్రధానం (కైంకర్యము) కార్యక్ర మము నిర్వహించబడును అని తెలిపారు.ఈ మహోత్సవ కార్యక్రమ మునకు దంపతులతో విచ్చేసి స్వామివారి దివ్య కటాక్షమునకు పా త్రులై మమ్ములను ఆశీర్వదించలని వారు కోరారు.ఈ కార్యక్రమములో ఎలాంటి రాజకీయ బాషణలు లేవు. ప్రతి ఒక్కరు సమయం పాటిం చవలెనని ఎం.ప్రభాకర్ కోరారు.

## ఆర్కాట్‌కు జనసేనలోకి ఆహ్వానం



ఆర్కాట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ను తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అరణి శివ జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం అనంత వీధిలోని రాష్ట్ర బలిజ సేన కార్యాలయంలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ను ఆరణి శివ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. ఆరణి శివ పిలుపుపై సానుకూలంగా స్పందించిన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తన అనుచర వర్గంతో చర్చించి పార్టీలోకి వస్తానన్నారు. ఈ సందర్భంగా జెఎంసి అరణి శివ మాట్లాడుతూ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ లాంటి సేవాతత్పరుడు, పేదలకు అండగా నిలిచే వ్యక్తి జనసేనలోకి రావడం సంతోషకరమని, ఆయన రాకతో తిరుపతిలో జనసేన బలోపేతం అవుతుందని తెలిపారు. జనసేన నగర్ ఉపాధ్యక్షురాలు మల్లిశెట్టి లక్ష్మీ, బెల్లంకొండ సురేష్, సురేష్, వినయ్, రమేష్, బాసికర్ల రఘు పాల్గొన్నారు.

### చంద్రబాబు బహిరంగ సభను

## విజయవంతం చేయండి

**తెలుగుదేశం, బిజెపి, జనసేన**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం సాయంత్రం జరుగు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభ ఏర్పాట్లు గురించి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీ వి నాయుడు ఇంటి వద్ద బొజ్జల సుధీర్ రెడ్డి, ఎస్ సివి నాయుడు, కోలా ఆనంద్, అబ్బర్వర్ ప్రసాద్, శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు, ప్రతి కార్యకర్త ప్రతి గ్రామం నుండి మహిళలను సమీకరించి బహిరంగ సభకు తీసుకురావాలని కోరారు.



మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి



షర్మిలమ్మను కలిసిన రమేష్

# జీడి నెల్లూరు కాంగ్రెస్ టికెట్ రేస్‌లో రమేష్...!

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేసులో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మేనల్లుడు రమేష్ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. రమేష్ సొంత మండలం కార్వేటినగరం కాగా గత పది సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి లో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా చలామణి అయ్యేవారని పలువురు తెలియజేస్తున్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం నారాయణస్వామికి మేనల్లుడు రమేష్ మధ్య ఆగాదం చోటు చేసుకోవడంతో జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థి నారాయణస్వామికి కేటాయించరాదని బాహాటంగా పత్రికలకు ఎక్కారు. దీనినంతటని ఏమాత్రం పట్టించుకోని నారాయణస్వామి తనదైన శైలిలో వైసిపి అధిష్టానాన్ని మెప్పించి తన కుమార్తె కృపా లక్ష్మికి టికెట్ ఇప్పించడంలో నారాయణస్వామి కృతకృత్యులయ్యారు. ఇక చేయునది లేక రమేష్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో వారం క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ టికెట్ తమకే ఇప్పించాలన్న తపనతో రమేష్ ఉన్నట్లు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. ఇక రెండు పర్యాయములు జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన డాక్టర్ నరసింహులు ఈసారి సైతం తమకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించాలని గట్టి ప్రయత్నంలో అధిష్టానంతో చర్చిస్తున్నట్లు సమాచారం. రమేష్ కు ఆరు మండలాల్లో పరిచయాలు ఉన్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మేనల్లుడు కావడంతో ఆరు మండలాల్లో పరిచయ కార్యక్రమాలు పెంచుకున్నారని, దీంతో జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే తమకు విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొంతమంది కాంగ్రెస్ పెద్దలతో విన్నవించుకున్నట్లు తెలియ వచ్చింది. ఇక ఏఐసిసి అధిష్టానం రమేష్ వైపే మొగ్గు చూపే అవకాశాలు ఉన్నట్లు పలువురు అంటున్నారు. రెండు పర్యాయములు ఓటమి చెందిన డాక్టర్ నరసింహులు ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ సంపాదించుకొని తిరిగి జనాల్లోకి వెళ్లి సానుభూతిని సంపాదించే ప్రయత్నాల్లో ఉన్నట్లు అతని సన్నిహితులు తెలియజేస్తున్నారు. ఏదిఏమైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి



మాట్లాడుతున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కేక్ కట్ చేసి జెండా ఎగరవేశారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించారు, వారు కూడ, గూడు, గుడ్డ అనే నినాదంతో ముందుకు వెళ్లిన మహా నేత ఎన్టీఆర్ అని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత నందమూరి తారకరామారావుదని గుర్తుచేశారు. నేడు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పనిచేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం జగన్మాత చర్చిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. జగన్మాత చర్చి అభ్యర్థన మేరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా విద్యార్థులు, ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో స్విమ్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొని బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 67 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, సర్సింగ్ సిబ్బంది కె.రమాదేవి, ఇందిరమ్మ, టెక్నిషియన్లు కె.శ్రీదేవి, ఇ.వినోద్ కుమార్, ఎం.ఎస్.డబ్ల్యూ బి.శ్రీదేవి పాల్గొన్నారు.



చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

## సీఎం జగనన్న సంక్షేమ పథకాలకు..

# జై కొట్టిన టీడీపీ నాయకులు

### తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలంలో తరతరాలుగా టీడీపీలో కొనసాగిన కుటుంబాలు నేడు సీఎం జగనన్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధికి జై కొట్టారు. శుక్రవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. గతంలో పార్టీలు, కులాలు, మతాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అందించేవారు. నేడు ఆ పరిస్థితిని అధిగమిస్తూ అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధిని నేరుగా బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తున్న ప్రభుత్వంగా వైఎస్ఆర్సీపీ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రామచంద్రాపురం మండలం సి.కే.పల్లి పంచాయతీ పరిధిలో చిట్టత్తూరు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ.నాగరాజు, ఎ.చెంచు నారయ్య, వి. గోవిందయ్య, వి. కృష్ణారెడ్డి, వి.రవి రెడ్డి, సి.ముని చంద్ర యాదవ్ తదితరులు 13 కుటుంబాల సభ్యులు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్న వారిలో ఉన్నారు. చంద్రగిరి మకుటం లేని మహారాజు, మా ప్రియతమ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలుస్తారని తెలిపారు. ఆయన విజయానికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాబోయే ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జెడ్పిటిసి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల సిద్ధముని రెడ్డి, సర్పంచ్ మురగయ్య, సి.కే.పల్లి పంచాయతీ నాయకులు యశ్వంత్ రెడ్డి, బాదురు లోకనాథ్ రెడ్డి, మొగిల రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మురగారెడ్డి, విజయ కుమార్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేస్తాం.. అందరి చేత వేయిస్తాం..!



తమ ఓటు కార్డులను చూపుతున్న విద్యార్థినులు

### ఉత్సాహంగా "స్వీప్ స్పోర్ట్స్ క్యాంప్"

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఓటు వేస్తాం... అందరి చేత వేయిస్తాం అంటూ.. వందల మంది యువతులు ముక్తకంఠంతో ఓటు నినాదం చేశారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, షగిలి షన్మోహన్ ఐఏఎస్, ఆర్వో, జేసీ పి. శ్రీనివాసులు ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు ఏఆర్వో %ఒ% కమిషనర్ డా. జె అరుణ మార్గదర్శకంలో నగరపాలక నోడల్ టీం నగరంలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఇరువారం వద్దనున్న రుక్మిణి కృష్ణస్వామి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ప్రత్యేక స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న 110 మంది యువతులు ఉత్సాహంగా ఈ స్వీప్ స్పోర్ట్స్ క్యాంపులో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా యువతులకు షార్ట్ పుట్, వాలీబాల్, షటిల్, ఖో–ఖో, కబడ్డీ వంటి క్రీడలను నిర్వహించారు. యువతులు ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువ ఓటర్లు తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించుకున్నప్పుడే ఉత్తమ ప్రభుత్వాలు ఏర్పడతాయని, ఉత్తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత నేటి యువతరం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో మొదటిసారి ఓటు వేయడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని.. తప్పకుండా ఓటు వేస్తామని.. మిగిలిన వారి చేత ఓటు వేయిస్తామని విద్యార్థినులు నినదించారు. ఇన్చార్జి ఎంహెచ్వో, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, కళాశాల అధ్యాపకులు, స్వీప్ నోడల్ బృందం పాల్గొన్నారు.

# భారీ చెట్లు నరికివేత....

### మామూళ్ల మత్తులో అటవీ శాఖ అధికారులు



**కల్లూరు మేజర్ న్యూస్.** నేటి సమాజంలో ఏప్రాంతాల్లో అయితే చెట్లు అధికంగా ఉంటాయో ఆ ప్రాంతాల్లో సకాలంలో వర్షాలు పడటం సర్వ సాధారణం. అదేవిధంగా వృక్షో రక్షత రక్షితః అన్నారు పెద్దలు. మానవుడు చెట్లునాటి బాగా అభివృద్ధి చేస్తా రో.. ఆ వృక్షాలు మాన వునికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తూ మానవుని అభివృద్ధికి దోహ దపడతాయి. ఏ ప్రాంతాల్లో అయితే గుట్టలు కొండలు, వాగులు, వం కలు ఆనాటి కాలం నుండి ఉన్నటువంటి భూములను కబ్జా కోరల్లో పడి చెరిపి వేస్తారో మానవాళికి నష్టం వాటిల్లుతుంది. అనేక ప్రాం తాల్లో విచ్చలివిడిగా బోర్లు తవ్వకాలు చేపడ తారో ఆ ప్రాం తాల్లో భూగర్భ జలాలు అట్టుడికి పోయి మానవాళికి నీటి సమస్య ఏర్పడు తుంది. నేటి సమాజంలో అనేక అధునాతన యంత్రాలతో మానవు డు కను సన్నల్లోనే గుట్టలు ,చెట్లు ,వాగులు, వంకలు ,చెరువులు క నుమరుగైపోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని కా పాడేందుకు వాల్టా చట్టాన్ని కూడా తీసుకొని రావటం జరిగింది. వీటి కి సంబంధించిన ప్రభుత్వ శాఖలు పని చేస్తున్నాయి. అయినప్పటికీ అటవీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో పడి కలప స్మగ్లర్లు ఎక్కడ పడితేఅక్కడ వందల ఏళ్ల నాటి భారీ వృక్షాలను రాత్రికి రాత్రి నరికి తరలించడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో, అడవుల్లో, ప్రభుత్వ భూముల్లో భారీ వర్షాలను నరికి తరలిస్తున్నప్పటికీ అధి కార యంత్రాంగం మాత్రం మామూళ్లకు అలవాటు పడి అధికారుల కనుసనల్లోనే భారీగా అక్రమ కలప రవాణా జరుగుతున్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. విచ్చలివిడిగా బోర్లు తవ్వకాలు, భారీ వృక్షా లను నరికి వేయటం మానవాళికి పెనుముప్పుగా ఏర్పడే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధి, కారులు చర్యలు చేపట్టి అక్రమ కలప రవాణా అరికట్టి భారీ వృక్షా లను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ సెలవులు రోజుల్లో కూడా విచ్చల విడిగా చెట్లు నరికి తరలిస్తున్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిన శివనారాయణరెడ్డి



పార్టీలోకి చేరిన వారితో పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం, నెన్నూరు పంచాయితీ చెందిన వైసిపి సానుభూతిపరుడు ఐ శివ నారాయణ రెడ్డి వైసీపీని వీడి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పులివర్తి నాని మాట ఇచ్చారు. పులివర్తి నాని పోరాట పటిమకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు... పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి కొండ చుట్టూ సిమెంట్ రోడ్డు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సంకల్ప సిద్ధితో 16.50 కోట్లుతో దాదాపు 21 కిలోమీటర్లు కైలాసగిరి కొండ చుట్టూ నూతన సిమెంట్ రోడ్డు నిర్మించడం జరిగింది. శ్రీకాళహస్తి ప్రజల చిరకాల అభిలాష, ఆ కాంక్ష అయిన కొండ చుట్టూ రోడ్డును 16.50 కోట్లతో దాదాపు 21 కి లోమీటర్లు మేరా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిధులతో పనుల ను ప్రారంభించారు. ఈ మంచి అభివృద్ధి కార్యక్రమంలో నాతో పాటు, నా ప్రజల స్వప్నం, కల నేడు నిజమయింది. ప్రతి పౌర్ణమికి కొండ చు ట్టూ కార్యక్రమం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు లేకు ండా వైభవంగా జరుపుకోవచ్చు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ పర్యవేక్షణలో సిమెంట్ రోడ్డు పనులు శరవేగంగా జరిపించారు. శ్రీకాళహస్తి ప్రజలు, మేధావి వర్గాలు, తటస్తులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు మీరే ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని ఓటేయండి. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బియ్యపు మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు.



## చంద్రబాబు, అమర్‌నాథ్‌రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే

# నేను ఏ అక్రమాలకు పాల్పడలేదు

### శివాలయంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సత్య ప్రమాణం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే వెంకటేగౌడ్ శుక్రవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం నిన్న చెప్పినట్లు నేను ఎటువంటి ఆక్రమణలు చేయలేదని ఏ కాంట్రాక్టర్ దగ్గర 15 శాతం కమిషన్ తీసుకోలేదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి చేసిన ఏ ఒక్క ఆరోపణలో కూడా నిజం లేదని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి సాక్షిగా సత్య ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. నేను తీసుకున్నానని ఇదే ఆలయంలో మీరు ప్రమాణం చేస్తారా అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, శివాలయ చైర్మన్ వీరభద్ర, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి మండి సుధా, క్యూ డి ఎస్ రాజేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

### – తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సమస్యాత్మక కేంద్రాలలో ఫ్లాగ్ మార్చ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ తమీం అహ్మద్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్ డివిజన్, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ తమీం అహ్మద్ ఆధ్వర్యంలో పేరూరు పంచాయతీ హరిపురం కాలనీ, జనార్ధన్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, పేరూరు ప్రాంతాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ శుక్రవారం కేంద్ర సాయిధబలగాలతో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో భయాన్ని పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎస్ఐలు నాగేంద్రబాబు, వెంకటరమణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## నన్ను గెలిపించండి మీ రుణం తీర్చుకుంటా : కురుగొండ్ల సాయి లక్ష్మి ప్రియ

**డక్కిలి మేజర్‌న్యూస్ :** వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల సాయి లక్ష్మి ప్రియ శుక్రవారం సాయంత్రం డక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామంలో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తన తండ్రి కురుగొండ్ల రామకృష్ణను మీరంతా ఆదరించినట్లుగా నన్ను కూడా మీ దీవెనలు మీ మద్దతుతో వెంకటగిరి టిడిపి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ఆమె మాట్లాడారు. ఆల్తురుపాడు రిజర్వాయర్ పనులను పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి నీటి కష్టాలను తీరుస్తానన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల కష్టాలు నాకు తెలుసని వాటన్నిటిని పరిష్కరిస్తానన్నారు. సాయి లక్ష్మి ప్రియ ఎన్నికల ప్రచార సందర్భంగా గ్రామానికి చెందిన ఐదు దళిత కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచారంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, చెలికం భాస్కర్ రెడ్డి, ముద్ద శివారెడ్డి, కుమార్ యాదవ్, వేముల మల్లికార్జున్ నాయుడు, మునస్వామి రెడ్డి,శివ,పారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### తెలుగువారి ఆత్మగౌరాన్ని నిలిపింది ఎన్టీఆర్ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో నంద మూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచారని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ కొనియాడారు. టిడిపి పార్లమెంటు కా ర్యాలయంలో శుక్రవారం 42వ పార్టీ ఆల్బవ దినోత్సవ వేడుకలు నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్ల మెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆనందోత్సవాలతో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులుకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు ఆలోచనలతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. అదేవిధంగా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సంక్షేమపథకాలను పేద మధ్యతరగతుల వారికి అందించారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే అని కొనియాడారు. పార్టీకార్తల కృషి పట్టుదల వల్లే ఇదిసాధ్యమైందని, కార్యకర్తలు మొక్కఓనిదీక్షతో ఎల్లవేళలా పార్టీకిఅండగా వుంటున్నరన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెం నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యవర్గానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అభినందనలు తెలుపుతూ 40 రోజుల్లో అధికారాన్ని చేపట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవడానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ అరాచక పరిపాలనతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలకు రానున్న ఎన్నికల సువర్ణ అవకాశం లభించిందన్నారు. వైసీపీ పాలనను అంతమొందించడానికి ఎన్ డి ఏ కూటమిగాఏర్పడిన తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీల పొత్తులతో ఎన్నికల బరిలో ఉన్న కూటమి అభ్యర్థుల అందరిని అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిరిగి మళ్లీ మనం విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుని రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ప్రజల కొరకు శుభ పరిపాలన అందించడానికి ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శ్రీధర్ వర్మ, ఎం కృష్ణ యాదవ్, మురళీకృష్ణారెడ్డి, ఆర్పి మునిక్రిష్ణ, ఊకా విజయకుమార్, కృష్ణ యాదవ్, పుష్పావతి, సింధుజ, మునస్వామి యాదవ్, మనోహర్ ఆచారి, యశ్వంత్ రెడ్డి, చెంబకూరు రాజయ్య, చింత చెంగయ్య, వట్టిగుంట శంకర్ నారాయణ, మధుసూదన్ యాదవ్, సుబ్బు, శంకర్ యాదవ్, వేణుగోపాల్ నాయుడు, రుద్రకోటి సదాశివం, జగన్నాధం, శంభోల హరినాథ్, తులసీదాస్, సరోజమ్మ నందమూరి అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలుగోడి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ

### ఘనంగా పార్టీ 42వ వ్యవస్థాపక దినోత్సవం



**నాయుడుపేట మేజర్ న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రత్యేకత నెలకొల్ప బడిన తెలుగుదేశం పార్టీ తెలుగు వాని గుండె చప్పుడుగా మారి మారిందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండా ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియ జేశారు. దానితోపాటు జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం తెలియజేసే పార్టీ వెలుగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సుళ్ళూరుపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ, మాజీ ఏఎంసి చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీ రామ్ ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బొమ్మన శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, పెళ్ళకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శులు శోభన్ నాయుడు, దార్ల రాజేంద్ర, మొండెం బాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసల గంగా ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్యులు బొమ్మన పళ్ళని , సెల్వం, పార్టీ నాయకులు టీకే రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుజాతమ్మ, మహిళా నాయకురాలు సంపూర్ణమ్మ, భవాని, సుజాత, పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి ప్రసాద్ నాయుడు, వేంపల్లి వెంకటేశ్వర్లు యాదవ్, నెలవల ప్రసాద్ యాదవ్, పృథ్వి, పసల చంగయ్య, మిడత సూరిబాబు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే వలంటీర్లను బెదిరిస్తున్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి



**సూర్య యంత్రాంగం, మేజర్ న్యూస్:** చిత్తూరు వైకాపా శాసనసభ అభ్యర్థి తాను ఓడిపోతాను అనే భయంతో వాలంటీర్లను బెదిరిస్తు న్నారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన సొంత పార్టీ కార్యకర్తల మీద నమ్మకం లేక వాలంటీర్లును రాజీనామా చేసి తమ కోసం పని చెయ్యాలని వైకాపా ఎమ్మెల్యే బెదిరిస్తున్నారు అని అన్నారు. వైకాపా ఐదేళ్లు ప్రజలను పట్టించుకొని ఉంటే ఇవుడు మీకు ఓట్లు పడేవి అని అన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ఇటువంటి నీచ సంస్కృతికి తెర లేపిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజలే బుద్ధి చెబుతారు అని ఆరోపించారు. ఎన్నికల సంఘం ఈ చర్యను సుమోటోగా స్వీకరించి దృష్టి సరించాలని అన్నారు.

## వైకాపా నుంచి జనసేనలోకి వలసలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతిలో వైకాపా నుంచి జన సేనలోకి వలసలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జనసేన తెలుగు దేశం, బిజెపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అరణీ శ్రీనివాసులు సమక్షంలో వైసిపి కార్యకర్తలు జనసేనలో చేరారు. తిరుపతి పరిధిలోని 44 వార్డు కు చెందిన విశ్వ, చిన్ని, గణేష్, దిలీప్, విష్ణు,జగదీశ్ , నితీష్ ,రాణి, భూమి వైసిపి కార్యకర్తలను అరణీ శ్రీనివాసులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.





## టీడీపీలో చేరిన త్యాగరాజు నాయుడు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** మండలంలోని అనంతపురం గ్రామపంచాయతీ సెట్టిన్‌తంగాల్ గ్రామానికి చెందిన త్యాగరాజు నాయుడు చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి, పాలూరు సర్పంచ్ మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని శుక్రవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో నా శక్తివంచన లేకుండా టీడీపీకి సాయశక్తులా కృషి చేసి గురాజల జగన్‌మోహన్‌ను గెలిపించుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు శశికర్‌బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలమనేరులో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సెయింట్ లూయిస్ చర్చి నందు గుడ్ ఫ్రైడే వేడుకల సందర్భంగా శుక్రవారం క్రైస్తవ మత సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అనేది ఏసుక్రీస్తు శిలువ వేయడం కల్వరిలో ఆయన మరణాన్ని గుర్తుచేసుకునే క్రైస్తవ సెలవుదినం ఇది పవిత్ర వారంలో పాస్చల్ త్రిడ్యూమ్‌లో భాగంగా ఆచరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్ తదితర వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



## ‘ప్రజాగళం’ విజయవంతం చేయండి

**- బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగళం సభ విజయవంతం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాగళం సభ శ్రీకాళహస్తి పట్టణం భేరివారి మండపం వద్ద జరుగుతుందన్నారు. నారా చంద్రబాబునాయుడు శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఎంజీఎం ఆస్పత్రి వద్ద హెలిప్యాడ్‌లో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గాన భేరివారి మండపం వద్దకు చేరుకుంటారని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. అక్కడ ప్రజాగళం సభలో పాల్గొన్న తరువాత రాత్రికి శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బస చేస్తారన్నారు. మరుదినం అల్పాహారం తరువాత నెల్లూరు జిల్లా కావలిలో జరిగే సభకు వెళతారన్నారు. శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కాటిపేరి పంచాయతీలో చల్లా బాబు పర్యటన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం మండలంలోని కాటిపేరి పంచాయతీలో పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పుంగనూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చైతన్యం చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాబోయే రోజుల్లో పేదవరు ఆర్థిక అభివృద్ధి చెందాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలన్న అది తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రతి ఒక్కరు సకరించాలని అన్నారు.తర్వాత ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఒక్క అవకాశం ఇవ్వాలని,రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటరు దేవుళ్ళను కోరాడు.

# మరోసారి మోసపోకండి...

**- అభివృద్ధి కోసం పులివర్తి నానికి అవకాశం ఇవ్వండి**

**- వీల్ చైర్‌లోనే ఇంటింటి ప్రచారం చేపట్టిన పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ట్రాప్‌లో పడి మరోసారి మోసపోకండని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట పంచాయితీలో ఆమె ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ,జనసేన, బిజెపి నాయకులు, గ్రామస్తులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. తుమ్మలగుంటలో పేదల ఇళ్ల నేల మట్టం చేస్తుండగా అడ్డుకున్న పులివర్తి సుధారెడ్డిపై పోలీసులు దౌర్జన్యం చేయడంతో ఆమె కాలుకు తీవ్ర గాయమైంది. గాయం పూర్తిగా తగ్గకపోవడంతో ఆమె వీల్ చైర్ లోనే ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. 4 పదవులు, సీఎం ఆత్మీయుడు అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేశారని విమర్శించారు. 5 వేల కోట్లు అక్రమ సంపాదనతో తన ఖజానాను నింపుకున్నారని ఆరోపించారు. చంద్రగిరిలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దాడులు గురించి అందరికి తెలిసిందే అని అన్నారు. ఆయన తాయిలాలతో మళ్లీ మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీ జనసేన ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథాకాలైన తల్లికి వందనంతో కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పథకాన్ని అందిస్తారన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివర్తి సుధారెడ్డి తెలిపారు. అంతేకాకుండా కుప్పం తరహాలో నియోజకవర్గానికి పులివర్తి నాని టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ తీసుకువస్తారని చెప్పారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 10వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పులివర్తి నాని అడుగులు వేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని నా భర్త పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఖచ్చితంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పులివర్తి నాని కృషి చేస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా కృపా లక్ష్మీని గెలిపించుకుందాం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి కుమార్తె కృపా లక్ష్మిని అధిష్టానం ఎంపిక చేసిందని, జీడి నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలు గత ఎన్నికల్లో నారాయణ స్వామికి ఇచ్చిన మెజార్టీ కన్నా మరింత అఖండ మెజార్టీతో గెలిపిం చుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి కానుక ఇవ్వాలని జిల్లా కార్యవర్గ సభ్యు డు దూది మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పలువురు వైకాపా నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారా యణస్వామి తర్వాత పెనుమూరు మండలంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ అభివృద్ధి పథకాలను అభివృద్ధి బాట నారాయణస్వామి వేశారన్నారు. అదే బాటలో నడుస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృప లక్ష్మి ని కూడా రాబోవు ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. మండల నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, రవి, మునేంద్ర, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రవేశ పరీక్ష పాలీసెట్-2024 ఏప్రిల్ 27న జరగను న్నది. ఆ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, పలమనేరు నందు ఏప్రిల్ 1 నుండి 24వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇస్తారు. ఈశిక్షణ కు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందిస్తారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా మహమ్మద్ తెలిపారు. పాలిసెట్-2024కి ఇంకనూ దరఖాస్తు చేసుకోని వారు ఏప్రిల్ 5 లోపల చేసుకోవడానికి అవకాశముందని, ఆసక్తి గల విద్యార్థులు తమ 10వ తరగతి హాల్ టిక్కెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫొటో మొబైల్ ఫోన్ తెచ్చు కున్న యెడల పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ నుండి దరఖాస్తు చేసుకోవచ్చునని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ తెలిపారు.

## వాకాడులో సైనికుల కవాతు

**వాకాడు, మేజర్‌న్యూస్:** రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో వాకాడులో శుక్రవారం సాయంత్రం సైనికులు కవాతు నిర్వహించారు. కోట, వాకాడు, చిట్టమూరు పోలీస్‌లు వాకాడు బిసి కాలనీ వద్ద నుంచి అశోక్ స్థూపం సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్సు డిపో వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వాకాడు ఎస్ ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్ పి, ఆదేశాలు మేరకు గూడూరు డిఎస్‌పి ఆధ్వర్యంలో వాకాడు సిఐ హరికృష్ణ పర్యవేక్షణ లో సైనికుల కవాతు నిర్వహించారన్నారు. త్వరలో జరుగ నున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ప్రజలు సహకరిం చాలని, ఎన్నికల నిబంధనలను పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరుతూ 50 సైనికులతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట, చిట్టమూరు ఎస్‌ఐలు పాల్గొన్నారు.



## తిరిగి వైసీపీలో చేరిన గండన్న

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ 22 వ వార్డు కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు రంగప్ప(గండన్న)కు తేదేపా వారు బలవంతంగా కండువా వేసి పార్టీలోకి వచ్చేమరని వారు చెప్పిన విషయం అందరికి విదితమే. తిరిగి శుక్రవారం రంగప్ప అలియాస్ గండన్న నేను నా ఇష్టంగా పార్టీలోకి వెళ్లలేదని బలవంతంగా కండువా వేశారని తెలిపారు. నేను ఎన్నటికీ వైఎస్సార్ సీపీని వదలనని,ఈ పార్టీలోనే ఉంటానని చెప్పడంతో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆయనకు వైసిపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్‌కేఎస్ జాఫర్, శివాలయం చైర్మన్ వీరభద్ర,ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కోసం తామంతా కృషి చేస్తామని, బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటైన పార్టీ టిడిపి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బ్రహ్మయ్య, వెంకటరమణ రెడ్డి, ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, క్రిష్ణమూర్తి గౌడ్, బిఆర్సీ కుమార్, మాబాషా, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, జగదీష్ నాయుడు, అమరనాథ రెడ్డిశ్రీధర్, లోకేష్, లాయర్ లోకేష్, కిషోర్, సుధాకర్, ఈశ్వర్, వీరప్ప, చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరీ ఆలయంలో రాజంపేట ఎంపీ ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరీ ఆలయంలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## బోయకొండలో గంగమ్మకు అభిషేకాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజి ల్లుతున్న శ్రీబోయ కొండ గంగమ్మ ఆలయంలో సంప్రదాయ బద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజ రెడ్డి మాట్లాడుతూ రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజూ సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం, మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామ న్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం 200 మంది భక్తులకు అన్నప్రసాదం చేసే కార్యక్రమా నికి నాంది పలికామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోం దని, భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా చర్యలు చేపడ తామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాతలు భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించామని, ఇందుకు విరాళాలు అందజేయవ చ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



## మృతిచెందిన వ్యక్తిని గుర్తుపడితే-సంప్రదించండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ఈ నెల 22 తేదీ రాత్రి 8:45 గంటలకు చారాల హైస్కూల్ ఎదురుగా ద్విచక్ర వాహన ప్రమాదానికి గురికాగా అతడిని తిరుపతి రుయా హాస్పిటల్‌లో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 27వ తేదీ మృతిచెందాడు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే చౌడేపల్లి పోలీసులను సంప్రదించాలని మండల ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

# కోటలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కోట, మేజర్‌న్యూస్:** కోట పట్టణం క్రాస్ రోడ్డు నందు టిడిపి నాయకులు శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిడిపి బిసి నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో "జయహో బీసీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని అలాంటి పార్టీని మనం 2024లో అధికారం లోకి తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి బిసి డిక్లరేషన్ అమలపరిచి బీసీల సంక్షే మాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నిదాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకి అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత నందమూరి తారక రామారావుది అన్నారు. రూపాయకి కిలో బియ్యం పథకం, జనతా వస్త్రాలు మరెన్నో కార్యక్రమాలు చేపట్టి బీసీలకు టిడిపి వెన్నెముకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కందల బాల కృష్ణ యాదవ్, కోట బిట్ 3 ఎంపీటీసీ శంషుద్దీన్, నాయబ్ రసూల్, తల్లంశ్రీనివాసులు, సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయ సాయిరెడ్డిని కలిసిన కామిరెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి వేణుమాక విజయ్ సాయి రెడ్డిని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి నియోజకవర్గంలో ఉన్న పలు రాజకీయ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తుళ్లూరుపేట నియోజక వర్గంలో ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండాను రెపరెపలాడించే విధంగా నా వంతు కృషి చేస్తానని వారికి గట్టి హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రమణ్యం, వైఎస్ఆర్ సీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

## టీడీపీ ముద్దు... ఆదిమూలం వద్దు



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దశరథన్ మాట్లాడుతూ సత్యవేడు టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రస్తు తం వైసీపీ ద్వారా గెలిచిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కాకుండా మరెవరికి సీటు ఇచ్చిన మా భుజాలపై వేసుకుని గెలిపిస్తామని అన్నారు.టీడీపీ అధిష్టానం ఈ విషయం పై పునరాలోచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చలపతి నాయుడు,జి రమేష్ నాయుడు,కే కుమార్ నాయుడు, రాజారాం పాల్గొన్నారు.

### ఘనంగా గుడ్ ఫ్రైడే

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని ఎస్ఎ ఎల్‌సి చర్చి , సార్వత్రిక ప్రార్ధనా మందిరం లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రీస్తు పూర్వము 2024 సంవత్సరల క్రితం ఇదే రోజు అబద్ధపు తీర్పు నిచ్చిన నేరా ఆరోపణలతో ఏసు ప్రభువు కి శిలువ వేయాలని రాజు ఆదేశించారు. మానవాళి పాపం కొరకు ఏసు ప్రభు శిలువ తో మరణించాడని , క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ను శుభశుక్రవారం గా ఆచరిస్తారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు గీతాలు ఆలపించి దైవ సందేశం అందించారు.



## సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గ సముద్రం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట్రమణ గతంలో తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్‌గా గెలిచాడు. ఆ తర్వాత రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయినదని, అధికార పక్షంలో ఉండాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైకాపాలో చేరాడు.మళ్ళీ ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నాడు. ఈ సందర్బంగా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగిందని, ఈ రోజు తిరిగి మా సొంతింటికి వచ్చినంత ఆనందముగా ఉందని, ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో చల్లా రామచంద్రారెడ్డి విజయానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ప్రజాగళం విజయవంతం చేద్దాం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేడు నాయుడుపేటకు ప్రజాగళం పేరుతో వస్తున్న సందర్భంగా ప్రజాగళం సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు సంచికిష్టయ్య , ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 24 పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు తండోప తండాలుగా తరలివచ్చి మధ్యాహ్నం రెండు గంటలకు జరుగు సభని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రూ.5 లక్షల నగదు స్వాధీనం... ఏడుగురి అరెస్టు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లాగుంట పంచాయతీ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు దాడులు నిర్వహించగా ఏడుగురు వద్ద రూ.5 లక్షల నగదు, 7 సెల్ ఫోన్లు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని నంజంపేటలో ఖిద్మత్ ఈ ఖల్క్ కమిటీ ద్వారా 35 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. కంది పప్పు,చెక్కర, బియ్యం, 5కేజీలు, నూనె 1శాతం, మిరప్పొడి, ధనియాల పొడి, గోధుమ పిండి, మైదా పిండి, 11 రకాల నిత్యా అవసరం సరుకులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంజంపేట యూత్ కమిటీ తరుపున మూడు సంవత్సరాల నుంచి నిరుపేద కుటుంబాలకు అందిస్తారన్నారు. కార్యక్రమంలో లాలూ, అక్బర్, చాను, ఇంతి యాజ్, అస్లాం, సద్దాం, ఇర్ఫాన్,రిజ్వాన్, ఇమ్రాన్, కమాలు పాల్గొన్నారు.





జిల్లా టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న జిల్లా అధ్యక్షులు సి.ఆర్ రాజన్, ఇతర టీడీపీ నాయకులు

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ స్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నాయకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భావం చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, మాజీ మేయర్ కటారి హేమలత, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వైవి రాజేశ్వరి, మేషక్, ఫైరోజ్ ఖాన్, ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకి బంగారు పళ్లెంలో పెట్టి విజయం అందిస్తారా

**బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** ఆదిమూలంకు టీడీపీలో సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, బంగారు పళ్లెంలో పెట్టి వైసీపీకి విజయం అందించినట్టే అవుతుందని బుచ్చినాయుడు కండ్రిగ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సముద్రాల ఉషారాణి అన్నారు. చంద్రబాబు నాయుడు సత్యవేడు నియోజకవర్గం విషయంలో మరోసారి అలోచించి నిర్ణయం తీసుకోవాలని అని విజ్ఞప్తి చేశారు. అనేక మందిని ఇబ్బంది పెట్టిన అతనితో కలసి ఎలా ఎన్నికల సమరంలో నిలబడాలి అని అన్నారు. టీడీపీలో కార్యకర్తలు ఎలా ఇమిడి పనిచేయాలి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన కొందరు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# వైకాపా అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

## - చిత్తూరు టీడీపీ జన సేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలు చేసిన అరాచక పాలనకు స్వస్తి పలకాలని చిత్తూరు టీడీపీ జన సేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. శుక్రవారం చిత్తూరు రూరల్ మండలంలోని నరసింగ రాయని పేట, అనంతపురం, కుర్చీ వేడు, పాలూరు పంచాయతీ లోని వెంకటాపురం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధిని, గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ ప్రభుత్వం పెంచిన ధరల గురించి, విద్యుత్ చార్జీల భారం మోపి సామాన్య ప్రజలపై భారం మోపారన్నారు. ఈ కార్యక్రమంలో. చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు సి ఆర్ రాజన్. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు. మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జై చంద్ర నాయుడు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మేయర్ కటారి హేమలత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కా జురు బాలాజీ, జనసేన నాయకులు, దయ రం,పుష్పావతి, బిజెపి నాయకులు కొత్తూరు బాబు మోహన్ నాయుడు, హరిబాబు చౌదరి, రామ్మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశి కార్ బాబు, మోహన్ రాజ్, మేషక్, వెంకటేష్ యాదవ్, రఘు, దేవరాజు నాయుడు అనంతపురం సర్పంచ్, శ్యామ్, ప్రకాష్,మోహన్, నీలకంఠ నాయుడు,రాజా, కుర్చీ వేడు సర్పంచ్, దిలీప్, విజయ్, గిరి, నాగరత్నం ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థిస్తున్న జీజేఎం

# జగన్మోహన్‌రెడ్డి పట్ల పెరుగుతున్న ఆదరణ



**గూడూరురూరల్ మేజర్ న్యూస్:** నవరత్నాలు. సంక్షేమ పథకాల రథ సారథి. వైయస్ జగన్మోహన్‌రెడ్డికి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది. ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శుక్రవారం రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని. ఎమ్మెల్యేగా మేరీగా మురళి, కుమారులు రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఆరో వార్డు పరిధిలోని జడ్పీ హైస్కూల్ రోడ్డు, సత్రపు వీధి, తమ్మి చిట్టిగుంట, భాగ్యరాజు సందు పిఎస్ఆర్ పార్క్ పరిసర ప్రాంతాలలో శుక్రవారం సాయంత్రం ప్రచార నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని, ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు, తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్, మాజీ కౌన్సిలర్ గిరిబాబు. మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ అల్తాఫ్, షబ్బీర్ బాషా, ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్ యాదవ్, డీజే మార్క్ గంపాల హేమచంద్ర, శ్రీధర్ రెడ్డి, డి సురేంద్రబాబు, చింతల శ్రీనివాసులు, పృద్వి గురవయ్య, సతీష్ రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, గోవర్ధన్, సునీల్ రెడ్డి, మురళి, అశోక్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మస్తాన్ యాదవ్ కార్యాలయానికి నేదురుమల్లి, ఎంపీ గురుమూర్తి

**వెంకటగిరి మేజర్‌న్యూస్ :** మస్తాన్ యాదవ్ వైసిపిలో చేరి వెంకటగిరికి విచ్చేసిన సందర్భంగా మస్తాన్ యాదవ్ కార్యాలయానికి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, మద్దిల గురుమూర్తి స్వయంగా వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. అక్కడి నుంచి దగ్గరుండి నేదురుమల్లి బంగ్లా వరకు మస్తాన్ యాదవ్‌ని వెంట బెట్టుకుని తీసుకెళ్లారు. టీడీపీకి రాజీనామా చేసి వైసిపిలో చేరిన డాక్టర్ మస్తాన్ యాదవ్ తొలి సారి వెంకటగిరి పట్టణంలో అడుగు పెట్టిన సందర్భంగా వైసిపి శ్రేణులు సుమారు 100 బైక్ లతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. క్రాస్ రోడ్డు వద్ద మహిళలు మస్తాన్ యాదవ్‌కి హారతి ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుంచి మస్తాన్ యాదవ్‌ని స్థానిక యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మస్తాన్ యాదవ్ వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చంద్రబాబు ప్రజాగళం విజయవంతం చేయండి

## - తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం బహిరంగ సభ సభ విజయవంతం కావాలని ఏర్పేడు మండలం తొమ్మిదవ నెంబర్ క్లస్టర్ నందు ప్రత్యేక సమావేశ ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో జన సమీకరణ పై చర్చించి ఈ క్లస్టర్ నుంచి పెద్ద ఎత్తున ప్రజల్ని కార్యకర్తలను రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి ఈరోజు ఒక అరాచక ఆటవిక పాలన్నీ ప్రజలకు ఇచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఈరోజు అటువంటి పరిపాలన తరిమికొట్టాల్సిన అవసరం ఉందని నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం పేరుతో ప్రజల్లేకి వచ్చి చైతన్యం తీసుకువచ్చి ఈ దుర్మార్గ సైకో పరిపాలన తరిమికొట్టడానికి రేపు జరుగుతున్న సభ వేలాది మంది హాజరై విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా రేపటి సభ ఈ రాష్ట్రంలో నియోజకవర్గంలో జరుగుతున్న ఆటవిక పాలన తరిమి కొట్టే



దానికి ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి చంద్రబాబు నాయుడుని సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి తో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు శివాజీ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మురగయ్య, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, పార్లమెంటు ఎస్సీ అధికార ప్రతినిధి రమణయ్య, మండల బిసి యువత అధ్యక్షులు మునయ్య గుణ యాదవ్, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, రాఘవేంద్ర, గోల్డ్ మాన్ నాయుడు, నిరంజన్, రాజా, మునీంద్ర, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటయ్య, కరుణాకర్ నాయుడు, వరదప్ప నాయుడు, వెంకటరమణ నాయుడు, వెంకటకృష్ణమ నాయుడు, వెంకటమ నాయుడు, సురేష్ నాయుడు, బట్ట కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం యాదవ్, పార్థసారధి రెడ్డి , బత్తయ్య యాదవ్ , బట్ట కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

# "చంద్రబాబుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం"



### చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చంద్రబాబుతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం నరసింగరాయని పేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నరసింగ రాయని పేట, అనంతపురం, కుర్చివేడు, పాలూరు పంచాయతీలోని వెంకటాపురం, 5 వెంకటాపురం కాలనీ గ్రామంలో ఇంటింటికి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలను మరియు గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ ప్రభుత్వం పెంచిన ధరల గురించి, విద్యుత్ చార్జీల భారం మోపి సామాన్య ప్రజలపై మోపారని, చెత్తపై పన్ను, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారని చెప్పారు. ఇసుక అక్రమంగా రవాణా చేసి విపరీతంగా దోచుకున్నారని. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగా ఇచ్చే వారిని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇండ్లు కట్టుకున్న వారికి ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని వాపోయారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తారని ఎన్నికల హామీలు ప్రకటించాలని చెప్పారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డు కలిగిన వారికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీలో బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాలు ఇచ్చేవారని ప్రస్తుతం సొంత ఖర్చులతో వేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సబ్సిడీకి డ్రిప్ పరికరాలు ఇస్తారని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ఐదు రూపాయలకే భోజన వసతి కల్పించారని, వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ పథకాన్ని రద్దు చేశారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో సమా హక్కు కల్పించాలన్నారు. ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త సైనికుల పోరాడి తెలుగుదేశం విజయం కొరకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌కి మరియు పార్లమెంట్ అభ్యర్థి దుగ్గి మల్ల ప్రసాద్ రావుకి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చిత్తూరు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప గత ఐదు సంవత్సరాలుగా మండలాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామపంచాయతీలో నాయకులు కార్యకర్తలు సమస్యగా కృషి చేసి తెలుగుదేశం పార్టీ విజయం కొరకు మండలంలో అధిక మెజార్టీ కొరకు కృషి చేయాలని చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని, రాష్ట్రంలో యువత పెడదారి పట్టిందని యువత కోసం చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు తెచ్చి యువత అభివృద్ధి కోసం కృషి చేస్తారన్నారు. వయోవృద్ధులకు 4వేలు పింఛన్ ఒకేసారి ఇస్తారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతారని చెప్పారు. మద్యం ఇసుక గంజాయి, అక్రమ రవాణాలో రాష్ట్రంలో ప్రథమ స్థానం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు నియోజకవర్గ అభ్యర్థి గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జయచంద్ర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, కటారి హేమలత, కాజూరు బాలాజీ, జనసేన నాయకులు దయరాం, పుష్పావతి, బిజెపి నాయకులు కొత్తూరు బాబు, మోహన్ నాయుడు, హరిబాబు చౌదరి, రామ్మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, మేషాక్, వెంకటేష్ యాదవ్, రఘు, దేవరాజు నాయుడు, అనంతపురం సర్పంచ్ శ్యామ్, ప్రకాష్, మోహన్, నీలకంత నాయుడు, రాజా, కుర్చీ వేడుసర్పంచ్ దిలీప్, విజయ్, గిరి, మనోహర్ నాయుడు, నయాజ్, సీనా, ఆనంద నాయుడు, నాగరాజు, మునిరాజు, చెన్నకేశవ శెట్టి, కుప్పయ్య శెట్టి, రాము, బుజ్జి, యోగ మూర్తి, ఉస్మాన్, నాగరత్నం, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## కూటమిలో 175 కి 175 సాధిస్తాం

**- 25 ఎంపీ స్థానాలను సైతం మోడీకి కానుక అందజేస్తాం**

**- ఆ ఇద్దరికి ఎంపీ స్థానాలు ఇవ్వకపోవడంపై**

**- అలక చెంది వైసీపీ నుండి కూటమిలోకి వచ్చాం**

**- ఎర్ర చందనం స్మగ్లర్ పుష్ప విజయ నందా రెడ్డికి చిత్తూరు ఎమ్మెల్యే సీటా**

**- దళితులను విస్మరించిన జగన్**

**- బీసీల ఓట్లతో రాజకీయాలు**

**- జగన్ పై తీవ్ర విమర్శలు చేసిన వర అరణి**

తిరుపతి మేజర్ న్యూస్ : టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమిలో 175 కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలను సైతం మోడీకి కానుకగా అందజేస్తామని కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్ర సాదరావు, అలాగే కూటమి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతిలో శుక్రవారం బిజెపి తిరుపతి జిల్లా నేతలు రాష్ట్ర నేతలు ముఖ్య ప్రతినిధులతో వరప్రసాద్ రావు,ఆరని శ్రీనివాసులు పరిచయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రు. వారిని ఉద్దేశించి వరప్రసాద్ రావు అరణి శ్రీనివాసులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. మొదటగా వరప్రసాద్ మాట్లాడుతూ తాను వైసీపీ పార్టీకి ఎంతో సేవ చేశానని ఆ సేవను ఆ పార్టీ పెద్దలు చివరికి జగన్ గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తిరుపతి ఎంపీగా గెలిచిన తనను ఎవరో చెప్పుడు మాటలు విని ఎమ్మెల్యే స్థాయికి దిగజార్చడం బాధాకరమన్నారు. ఓసారి పరిశీలించి ఎంపీ స్థానాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు జగన్ ఇంటి వైపు వెళ్లలేదన్నారు. ప్రస్తుత ఓటమిలో నడ్డా చంద్రబాబు పవన్ కళ్యాణ్ చొరవతో తనకు తిరుపతి ఎంపీ సీటు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. దళితుల ద్రోహి జగన్ అని బీసీలను ఓట్ల రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు.జగన్ ల్యాండ్ సాండ్ మైన్స్ వైన్స్ అమ్మకంలో వచ్చిన ఆదాయాలతో 2024లో విజయం సాధించాలని ఎదురుచూస్తున్నారని ఆయన ఆటలను కూటమి సాగనివ్వదని హెచ్చరించారు. అనంతరం కూటమి తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ సాక్షాత్ జగన్ ఎర్రచందనం స్మగ్లర్ పుష్ప విజయానంద రెడ్డికి చిత్తూరు వైసీపీ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం దారుణం అన్నారు. తనకు ఎమ్మెల్యే సీటు నుండి పదోన్నతి పై ఎంపీ సీటు ఇస్తానని జగన్ ఇచ్చిన మాటను వెనక్కి తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అటు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించక ఇటు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పవన్ కళ్యాణ్ చంద్రబాబు బిజెపి నేతల సహాయ సహకారాలతో ఉమ్మడి తిరుపతి జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించడం ఎంతో ఆనందమన్నారు. మా ఇద్దరి కలయిక రాష్ట్రంలో కూటమి దెబ్బకి తిరుపతి అటు రాష్ట్ర వ్యాప్తంగా 2024 లో కూటమి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నేతలు భాను ప్రకాశ్ రెడ్డి డాక్టర్ శ్రీహరి రావు అజయ్ జల్లి మధుసూదన్ శాంతా రెడ్డి చంద్రప్ప గుండాల గోపీనాథ్ రెడ్డి డాక్టర్ బోత్ హరిప్రసాద్ బిజెపి జనసేన టిడిపి పెద్దలు జిల్లా నగర నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## మంచి మార్గదర్శకులు మన యేసయ్య... ఆయన మార్గం శాశ్వతం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:**–పుట్టిన ప్రతి వ్యక్తి మరణించిన, మంచి మార్గంలో పయనించి శాశ్వత రాజ్యం చేరుకోవడానికి మంచి మార్గదర్శకులు మన యేసయ్యే అంటూ ప్రతి ప్రార్థన మందిరాలలో ఆయన సిలువ మరణం పై పలికిన ఏడు మాటలను గుర్తు చేసుకున్నారు. గుడ్ ఫ్రైడే (మంచి శుక్రవారం) సందర్భంగా ఏకొల్లు లూథరన్ సంగం పరిధిలోని దొరవారిసత్రం, నెలబల్లి, రామారెడ్డి కండ్రిక, కుప్పారెడ్డిపాలెం, ఏకొల్లు చర్చిలలో ఏసుక్రీస్తు 2000 సంవత్సరాల క్రితం సిలువ మరణం పొందిన, ఆయన పలికిన 7 మాటలను గుర్తు చేసుకున్నారు. మొదటి మాటగా ఏసుక్రీస్తు శత్రువులు హింసిస్తున్న సందర్భంగా తండ్రీ వీరేమి చేయుచున్నారు వీరెరుగరు గనుక వీరిని క్షమించమనిపలికారు. విధంగా ప్రాణాపాయ స్థితిలో ఆయన తన ప్రాణాత్మను దేవునికి అప్పగించే ముందు కడవరి ఏడవ మాటగా తండ్రీ నా ఆత్మను నీకు అప్పగించుకొనుచున్నాను అన్న మాటలను గుర్తు చేసుకుంటూ ఉపవాస ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిపల్లె,పట్టణం,నగరాలలో ఉన్న క్రైస్తవ దేవాలయాలు, ఆరాధన మందిరాలలో గుడ్ ఫ్రైడే క్రైస్తవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ రవి కుమార్, పిసిసి అధ్యక్షులు జయంత్ కుమార్, మరియు దైవపరిచారకులు మైకిల్, విజయ్, ప్రతాప్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మిథున్ రెడ్డిని సన్మానించిన ఎంపీపీ లతా బాలాజీ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ ప్రచారంలో భాగంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి వైయస్సార్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి వీరిని ఎంపీపీ లతా బాలాజీ ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వర్గ విభేదాలు వీడనాడి పార్టీ విజయం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, వైయస్సార్ పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలతో ప్రతి ఇంటా సంతోషం

### వైస్ ఎంపీపీ ప్రభాకర



**సోమల,మేజర్ న్యూస్:** ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారని వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమణయ్య,మాజీ సర్పంచ్ శ్రీరాములు అన్నారు.శుక్రవారం మండల కేంద్రం సమీపంలోని నెలుకూరివారిపల్లె,భారతం మిట్ట వడ్డిపల్లె, గన్నావారివారిల్లె,నీలావారిపల్లెలలో వైఎస్సార్ సీపీ పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటి ంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ఎన్నికల ముందు జగనన్న చేపట్టిన పాదయాత్రలో మహిళా సంఘ సభ్యులను రుణ విముక్తులను చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు విడతల్లో రూ.25,570 కోట్లు మాఫీ చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు.2014 లో మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అ తరువాత మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు ఎన్నికలు రావడంతో మళ్లీ మోసం చేయడానికి కూటమితో జత కట్టి తప్పుడు హామీలను ఇస్తున్నారని తెలియజేశారు. ఈ ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమం కొన సాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమం త్రిని చేసుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు.ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పెద్ద ఉప్పరపల్లెలో పా ర్టీ మండల కన్వీనర్ గంగాధరం, మైనారిటీ మండల అధ్యక్షుడు మస్తాన్ వలీ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీటీసీ జిలానీ,మాజీ సర్పంచ్ బషీర్,నం జంపేటలో మాజీ ఎంపీపీ ఝాన్సీలక్ష్మీ,ఎంపీటీసీ జిన్నా ,పీసీ కమిటీ చైర్పర్సన్ రస్నా,మాజీ ఎంపీటీసీ హరి నాథ్, మాజీ సర్ప ంచ్ ఖయ్యూం బాషా,81 చిన్న ఉప్పరపల్లెలో సీనియర్ నేతలు శీలం గణేష్,శీలం బాస్క ర్,శివమూర్తి, గంగు లప్ప,తులసీరాం,మునుస్వామి,నెల్లిమందలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా,సర్పంచ్ చంద్రకళ,ఉప సర్పం చ్ రెడ్డమ్మ,కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య,సర్పంచ్ మసూద్,వల్లిగట్లలో నేతలు సుబ్రహ్మణ్యం, బాలక్రిష్ణ, రవీంద్ర రెడ్డి,మల్లికార్జున రెడ్డి ఆద్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి,నియోజకవర్గ సోషల్ మిడీయా కో కన్వీనర్ షేక్ బాష,నేతలు వీ.రమణ అడుసుపల్లె సురేంద్ర, ఉప సర్పంచ్ వసంతమ్మ,మాజీ ఎంపీటీసీ వసంతమ్మ,వి శ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణ,తాతమల్లయ్య,చెన్న కేశవులు (కేసీ),రాం బాబు,కాలనీ శ్రీరాములు,మునిరాజ ఆటో,ఆటో ప్రసాద్ ,ముభారక్,పురుషోత్తం,పగడాల శివ,కి రణ్, ఆటో శివ, నడిగడ్డ వెంకటరమణ,గుట్టా కేశవ,బాలాజీ, బాల సుబ్రహ్మణ్యం,సోమశేఖర్,సుబ్బు యాదవ్,ఖాదర్ వల్లీ, మను రాయల్,షావలీ,మహబూబ్ బాషా,అబ్రర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భారతాల సాయిరాం కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు



**నాయుడుపేట మేజర్ న్యూస్**

హెల్త్ అసిస్టెంట్ భారతాల సాయిరాం కిషోర్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మిత్రులు వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్లపూడి రాజేష్ ,వైసీపీ నాయకులు గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,స్టాలిన్ లు సాయిరాం కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు సుఖ,సంతోషాలు ,ఆయురా రోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరారు. సాయిరాం కిషోర్ వృ త్తిరీత్యా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అక్కగారిపేట దక్షిణ ఆంధ్ర లూథరన్ చర్చి నందు గుడ్ ఫ్రై డే వేడుకలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగాయి.క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది చేస్తున్న ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.ఏల్.సి చర్చి పాస్టర్ నెలవల దేవ ప్రసన్న మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి,త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు.